నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 4 | సంచిక: 291 | శనివారం,14 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## రివేంజ్‌కు.. రెడీ!

### మొజ్తబా ఫస్ట్ డెడ్లీ వార్నింగ్

పొరుగు దేశాలతో ఫ్రెండ్లీగా ఉంటాం

నలువైపుల దాడులు.. సైనికుల పోరాటం అద్భుతం

హర్మూజ్ మూసివేత కొనసాగుతుంది

అమెరికా స్థావరాలు మూసేయాలి.. లేకుంటే దాడులు చేస్తాం

అమెరికాకు ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరికలు

2

పశ్చిమాసియా యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధి మూసివేత ఇకపై కూడా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతేకాదు పశ్చిమాసియా ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ తక్షణమే మూసివేయాలని, లేకుంటే వాటిపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు తీవ్రమవుతున్న తరుణంలో, ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో న్యూస్ ప్రెజెంటర్ మొజ్తబా ఖమేనీ సందేశాన్ని చదివి వినిపించారు. వాస్తవానికి కొత్త సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నప్పటి నుంచి మొజ్తబా ఇప్పటి వరకు ఎక్కడా బహిరంగంగా కనిపించకపోవడం గమనార్హం.

## లొంగిపోలేదు.. అరెస్ట్ చేశారు

### మావోయిస్ట్ మాజీ అగ్రనేత దేవ్ జీ

'ఆపరేషన్ కగార్' చాలా చిన్న విషయం

విధానాల అమలులో లోపాలున్నాయి

సమీక్షించే సమయంలోనే 'పిడుగుపై బ్రహ్మాస్త్రం'

మీడియాతో షేర్ చేసుకున్న నక్సల్ లీడర్

2



## పార్లమెంటులో అనూహ్య ఘటన

సిఇసిని తొలగించాలంటూ ఇండియా బ్లాక్ నోటీసు

(మిగతా 2లో..)

## యువత కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: మంత్రి వివేక్

(మిగతా 2లో..)

## క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు




**వాస్తవ తెలంగాణ :**వంట గ్యాస్ కొరతపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. బదులు ప్రజలు తీసుకోవాలని సూచించింది. దేశంలో గ్యాస్ సంక్షోభం లేదని స్పష్టం చేసింది. 30 శాతం ఉత్పత్తిని పెంచినట్లు వెల్లడించింది. అలాగే భారత్‌లో పెట్రోల్ కొరత కూడా లేదని తెలిపింది. ప్రజలు ఆందోళన చేందవద్దని చెప్పింది. బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. రాష్ట్రాలకు కిరోసిన్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. గ్యాస్ గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరం లేకపోయినా ఆందోళనతో గ్యాస్ బుకింగ్‌లు చేయవద్దని కేంద్రం తెలిపింది. హర్మూజ్ జలసంధి వద్ద నౌకల్లో ఉన్న వారి భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. నౌకల్లో ఉన్న 23వేల మంది భద్రతకు 24 గంటల కంట్రోల్‌రూమ్ ఏర్పాటు, భారత్‌లోని పోర్టుల్లో కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని పేర్కొంది. రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ వెళ్తున్నాం... గల్ఫ్ నుంచి లక్షన్నర మందిని వెనక్కి తీసుకువచ్చామని కేంద్రం తెలిపింది.



2

## టెన్త్ స్టూడెంట్స్‌కు గవర్నర్ శుభాకాంక్షలు

### ఒత్తిడి లేకుండా పరీక్ష రాయాలన్న శుక్లా

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి, సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఆత్మ విశ్వాసం విజయానికి ముఖ్యమని గుర్తు చేశారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



-హైదరాబాద్. వాస్తవ తెలంగాణ :

## కొత్త పార్టీ పేరు ప్రకటించిన శశికళ




చెన్నై : **వాస్తవ తెలంగాణ :**తమిళనాడులో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వి.కె.శశికళ కొత్త పార్టీని ప్రకటించారు. 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం (ఎఐపిటిఎంఎంకె)'గా తెలిపారు. ఫిబ్రవరి 24న , రామనాథపురం జిల్లాలోని కముతిలో జరిగిన బహిరంగ సభలో ఆమె 'కొబ్బరి తోట' గుర్తుతో కూడిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ పార్టీని ఎఐఎడిఎంకె వ్యవస్థాపకుడు ఎం.జి.రామచంద్రన్, మాజీ ముఖ్యమంత్రి జయలలిత అనుచరురాలైన శశికళ ప్రారంభించిందని ఆమె పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలతో ఏకీభవించిన పార్టీలతో జతకడతామని పేర్కొన్నారు.

## మళ్లీ టారిఫ్ ఒత్తిళ్లు !

### అమెరికా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై సెక్షన్ 301



వాషింగ్టన్ : **వాస్తవ తెలంగాణ :** భారత్, చైనా, బంగ్లాదేశ్ సహా 16 కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ యంత్రాంగం వాణిజ్య చట్టం-1974లోని 'సెక్షన్ 301'ను ప్రయోగించేందుకు సిద్ధమైంది. టారిఫ్‌లు చట్ట విరుద్ధమని గతనెల అమెరికా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆయా దేశాలపై టారిఫ్‌ల ఒత్తిడిని పునరుద్ధరించేందుకు చట్టవిరుద్ధమైన వాణిజ్య విధానాల దర్యాప్తుల పేరుతో చర్యలు తీసుకోవడానికి ట్రంప్ ప్రభుత్వం సిద్ధమైంది. విధానం మారలేదు, కానీ ఉపయోగించే సాధనాలు మాత్రం పరిస్థితులను బట్టి మారుతూ వుంటాయని అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమ్సన్ గ్రీర్ వ్యాఖ్యానించారు. వాణిజ్య భాగస్వామ్యులపై సుంకాలు లేదా ఇతర ప్రతీకార చర్యలను చేపట్టే అధికారాన్ని సెక్షన్ 301 యుఎస్ వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్)కి ఇస్తుంది. ఇతర దేశాలు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలను సవాలు చేయడమే ఈ సెక్షన్ 301 లక్ష్యం. తమ వాణిజ్య భాగస్వామ్య దేశాలు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలు తమ వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? లేదా? అనే అంశంపై ఈ సెక్షన్ కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు కల్పిస్తుంది. విచారణ, సాక్ష్యాధారాల సేకరణ అనంతరం తమకు నష్టం కలిగిస్తున్నాయంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆయా దేశాలపై అమెరికా ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఈ వేసవిలో యూరోపియన్ యూనియన్, భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, మెక్సికోలపై కొత్త సుంకాలను విధించే అవకాశం ఉందని అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ పేర్కొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
### రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని 1వ వార్డు దాసరిగడ్డలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. వేద మంత్రోచ్చారణల మధ్య యాగాలు, హోమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లి కృపా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో శాంతి, ఐక్యత నెలకొని ప్రజలు సుభిక్షంగా జీవించాలని కోరుకున్నారు.సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో దేవాలయాన్ని నిర్మించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దోస్త్ అడ్మిషన్ల గురించి డిగ్రీ అధ్యాపకుల ప్రచారం




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నేటితో ముగుస్తున్న సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరానికి కళాశాలకు అటానమస్ హోదా లభించినట్టు, రాబోయే విద్యార్థులకు అవగాహన కలిగించడానికి అన్ని జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులను కలిసి డిగ్రీ దోస్త్ అడ్మిషన్ల గురించి, కళాశాలలోని వసతుల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించినట్టు తెలిపారు.దోస్త్ అడ్మిషన్ల సమన్వయకర్త సురేందర్ రావు మాట్లాడుతూ కళాశాలలోని వివిధ సౌకర్యాలు విద్యార్థులకు వివరించి అడ్మిషన్లను పెంపొందించుకోవడానికి కళాశాల అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు . ప్రచారంలో భాగంగా కళాశాల అధ్యాపకులు అందరూ పాల్గొన్నట్టు తెలిపారు. కుల్చారం, పాపన్నపేట, టేక్మాల్, రామాయంపేట, గోపాల్పేట్ చేగుంట, మెదక్ లోని అన్ని జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు.

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసినా పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం సెవెన్ హిల్స్ కాలనీ అక్సా మసీదులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీకి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు అఫ్జల్ ,అబ్దుల్ సత్తార్ ,ఖాదర్ బాషా ,బాషా ,ఖాదర్ వలి ,సలీమ్ ,ఖలీల్ ,తదితరులు పాల్గొన్నారు సుంకు శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, అమర్, సత్యం, ప్రేమ్ గౌడ్,ప్రణయ్ యాదవ్, తుమ్మల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న కాలేజీలో రిసెప్షన్ లో పనిచేస్తున్న మహిళా మీనాక్షికి రావలసిన వేత్తనం ఇప్పించిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చింతల్ లోని వెంకన్న కాలేజీ లో రిసెప్షన్ గా పనిచేస్తున్న మీనాక్షి, గత కొన్ని నెలలు నుంచి పని చేస్తుంది, మీనాక్షి అనే మహిళ, కొన్ని అనివార్య కారణాలవల్ల మీనాక్షి కి రావాల్సిన వేతనం రెండు నెలల 20 రోజుల వేతనం మొత్తం 48000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో వెంకన్న కాలేజ్ రిసెప్షన్ లో పని మానేయడం జరిగింది... ఆ మహిళ మీనాక్షికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మహిళ మిత్రురాల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆఫీస్ వద్దకు వెళ్లి మీనాక్షి కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "చింతల్ లో ఉన్న వెంకన్న కాలేజ్" మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి మీనాక్షి కి రావలసిన వేతనం 48000/- వేల రూపాయలు మొత్తం ఇప్పించడం జరిగింది... మీనాక్షి మాట్లాడుతూ ,నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు..

## కాప్రా నాలా బఫర్ జోన్ లో నిర్మిస్తున్న భవన నిర్మాణ యజమాని కోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరణ (విత్ డ్రా) తడురీ గగన్ కుమార్..

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా ఊర చెరువు నుండి ప్రవహిస్తున్న నాలా, కాప్రా-సాకేత్ రోడ్డు గణపతి ఆలయం ప్రక్కన జి౦4భవన నిర్మాణం నాలా బఫర్ జోన్ లో వస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే ఇట్టి భవన నిర్మాణ విషయంలో నాలా బఫర్ జోన్ స్థలం కాపాడాలని ఉద్దేశంతో అధికారుల దృష్టికి విషయాన్ని తెలియజేయగా అధికారులు సదరు బిల్డింగ్ నిర్మిస్తున్న సంబంధిత వ్యక్తులకు తెలియజేస్తూ రెండు సార్లు బఫర్ జోన్ లో నిర్మిస్తున్న కొన్ని పిల్లర్స్/కాలమ్స్ కాప్రా జిహెచ్ఎంసి అధికారులు కూల్చి వేసినప్పటికీ బిల్డర్ మాత్రం రెండు స్లాబుల వరకు నిర్మాణం పనులు కొనసాగిస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. (ఔా 168/2026) ఈ తరుణంలో నేను ఇట్టి విషయంలో కాప్రా రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారుల స్పందన పై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రాకు లిఖితపూర్వకంగా విషయాన్ని తెలియజేశారు. ఇట్టి విషయాలన్నీ పూర్తి ఆధారా పత్రాలతో నేను కూడా తెలంగాణ హైకోర్టు దృష్టికి నా యొక్క ఇంప్లీఎడ్ పిటిషన్ ద్వారా వాస్తవాలు సంబంధిత ఫోటోలు కోర్టుకు సమర్పించాను. ఈ కేసు తదుపరి విచారణ తేదీ కోసం ఎదురు చూస్తున్న క్రమంలో తేదీ 16/02/2026 నాడు జి౦4భవన పర్మిషన్ పై స్పందిస్తూ



| | |
|---|---|
| First Hearing Date | 05-01-2026 |
| Decision Date | 12-03-2026 |
| Case Status | CASE DISPOSED |
| Nature Of Disposal | Uncontested--WITHDRAWN |
| Coram | 3255-N.V.SHRAVAN KUMAR |
| Bench Type | Single Bench |
| Judicial Branch | WRIT Section |
| CauseList Type | MOTION LIST |
| State | TELANGANA |
| District | MEDCHAL-MALKAJGIRI |

పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకోగలరని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఉప్పల్ జోన్ మరియు కాప్రా సర్కిల్ అధికారులకు చేసిన విన్నప ఫిర్యాదు కు అనుగుణంగా కాప్రా జిహెచ్ఎంసి అధికారులు తేది 20/02/2026 నాడు 6 పిల్లర్ల వరకు ఉన్న రెండు స్లాబ్ ల పై మిషన్ సహకారంతో మార్కింగ్ చేస్తూ మార్కింగ్ వరకు ముందు ఉన్న స్లాబ్ అక్రమ నిర్మాణమే అని అనగా సెట్ బ్యాక్ కావచ్చు/బఫర్ జోన్ అని తెలియజేశారు. ఇట్టి మార్కింగ్ చేసిన స్లాబ్ ఏరియా వరకు ఉన్న 6 పిల్లర్లు కూల్చివేస్తే మిగతా భవనం స్లాబ్ మొత్తం కూలిపోయే అవకాశం ఉందని తెలియజేశారు. ఇక భవన యజమానులు చేసేది ఏమీ లేక మిగతా స్లాబ్ నిలబడాలంటే మళ్లీ కనీసం మరో నాలుగు కాలమ్స్ వెనక్కి పుట్టింగ్స్ వేసుకోవాల్సిన పరిస్థితి. ఇక ముఖ్య విషయం ఏమిటంటే కాప్రా ఊర చెరువు నుండి ప్రవహిస్తున్న నాలా ఈ +o4 బిల్డింగ్ నిర్మాణ స్థలం వద్ద నుండి వెళ్తున్న నాలా ఉద్దేశపూర్వకంగానే మార్చారని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి ఉన్న లేక కోర్టులో కీలకంగా కానుందని, తద్వారా మొత్తం ఫ్లాట్ కే ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదని సదరు యజమాని గ్రహిస్తూ వారు హై కోర్ట్ లో వేసిన పిటిషన్ను వెనక్కి తీసుకుంటూ నేడు ఉపసంహరణ (విత్ డ్రా) చేసుకోవడం జరిగింది. అని తెలంగాణ ఉద్యమ మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ నాయకులు తడురీ గగన్ కుమార్ తెలిపారు.

## గ్యాస్ సిలిండర్లపై అపోహలు వద్దు -- ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో దేశానికి సరఫరాలు కొనసాగుతున్నాయి: ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఇరాన్--ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో సోషల్ మీడియాలో గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అపోహలకు ప్రజలు లోనుకాకూడదని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఈరోజు ఘట్కేసర్లోని ఈశ్వర ఏజెన్సీ గోదాం మరియు కార్యాలయాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఐఓసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి గ్యాస్ సరఫరా పరిస్థితులపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో ప్రపంచంలోని పలు దేశాల నుంచి ఇంధన మరియు గ్యాస్ సరఫరాలు నిరంతరం కొనసాగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత దేశ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.జిల్లా సివిల్ సప్లై అధికారులతో కూడా మాట్లాడి గ్యాస్ సరఫరా పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నట్టు తెలిపారు. ప్రస్తుతం కొంతవరకు సిలిండర్ల కొరత ఉన్నది వాస్తవమేనని, అయితే ప్రజలు అనవసరంగా భయపడకుండా అవసరం ఉన్నవారే మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే బుకింగ్ చేసి డెలివరీ పొందిన తర్వాత మళ్లీ బుకింగ్ కోసం ఆఫీసుల చుట్టూ తిరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ఏజెన్సీ సిబ్బంది లేదా డెలివరీ బాయ్స్ ఎవరైనా గ్యాస్ సిలిండర్లను బ్లాక్లో అమ్మితే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్,సీనియర్ నాయకులు గాయాలు రాజేష్,మేనేజర్ వెంకటేష్, గోడౌన్ ఇంచార్జి సుమన్,డెలివరీ ఏజెంట్ రఫిక్, మరియు ఆపరేటర్స్, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ప్రజలు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భర్త కనిపించకుండా పోయాడంటూ పోలీసులకు భార్య ఫిర్యాదు

### సూరారం పరిధిలో ఘటన -- రెండు రోజులుగా ఆచూకీ లభించక కుటుంబ సభ్యుల ఆందోళన

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి కనిపించకుండా పోవడం కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలు వై. కుమారి తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త వై. దుర్గారావు (సుమారు 45 సంవత్సరాలు) ఈ నెల 7వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా ఆయన ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. కనిపించకుండా పోయిన దుర్గారావు ఎత్తు సుమారు 5 అడుగులు 5 అంగుళాలు ఉంటుందన్నారు. బయటకు వెళ్లినప్పుడు తెలుపు రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎక్కువగా బయటకు వెళ్లేవారు కాదని కూడా చెప్పారు. ఇంట్లో ఎలాంటి వివాదాలు లేకపోయినా అకస్మాత్తుగా ఇంటి నుంచి వెళ్లిపోయారని, ఆయన వద్ద మొబైల్ ఫోన్, డబ్బులు, పర్సు వంటి వస్తువులు కూడా లేవని భార్య వెల్లడించారు. బంధువుల ఇళ్లలో విచారించినప్పటికీ ఎక్కడా ఆయన గురించి సమాచారం లభించలేదని తెలిపారు. తమకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, భర్త ఆచూకీ కోసం పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని భార్య వై. కుమారి వేడుకున్నారు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఈ వ్యక్తి గురించి ఎవరికి అయినా సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్కు లేదా కుటుంబ సభ్యులకు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు.



## మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధికారుల తనిఖీ



**జహీరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ //** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్ పాఠశాలలో ఈరోజు జిల్లా అధికారుల బృందం తనిఖీ చేయడం జరిగింది, పాఠశాలలో అన్ని రికార్డులు పరిశీలించడం, ఎఫ్ ఎల్ ఎస్, ఎఫ్ ఎల్ ఎన్, ఉపాధ్యాయుల తరగతి అబ్జర్వేషన్, టిఎల్ఎం పరిశీలించడం జరిగింది, ఆ పాఠశాల పట్ల జిల్లా అధికారులు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది, ఈ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం తో పాటు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి,ప్రధానోపాధ్యాయులుగా 5వ తరగతి నందిని, ఉపాధ్యాయులుగా అభిలాష్, అవిలాష్, చంద్రకళ, వివేక్ నంద పాత్రలు ధరించి, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం అధికారులు వహాబోద్దీన్, నిమ్మల కిష్టయ్య విద్యార్థులను అభినందించి, మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి పద్మ, ఉపాధ్యాయులు యేసయ్య, స్కావెంజర్ సంజు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నిత్యం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికై పనిచేస్తున్నాం : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మీ ఇంట్లో సభ్యుడిగా మీ ఆశీర్వాదంతో మూడవ సారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

## ఈద్ కా తోఫా లు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) ను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి..



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మరియు బహదూర్ పల్లి మసీదులల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక ,పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ సేవాసమితి ఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు సంక్షేమం ప్రధానం



**వస్తావ తెలంగాణా డైలీ న్యూస్ /..**సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల ఉచిత దరఖాస్తు కార్డ్స్ పంపిణీ మచ్చ బొల్లారంలో సురేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా ఓటర్ కార్డ్స్ ఈశ్రామ్ కార్డ్స్ ఆపా కార్డ్స్ మరియు ఇతర సదుపాయాలను పూర్తిగా ఉచితంగా దరఖాస్తు చేసి కార్డ్స్ కూడా ఇస్తున్నారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నార్ల సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకుంటూ సమాజానికి మా వంతు కృషి చేస్తున్నామని ప్రభుత్వాల పథకాలు కొందరికి అవగాహన లేక వాటిని ఉ పయోగించుకోవడంలేదని అటువంటివారిని గుర్తించి వారి ఇంటి దగ్గరికి వెళ్లి పథకాల ఉపయోగాలు తెలుపుతూ ఉచితంగా దరఖాస్తు చేయుచున్నామని కార్డ్స్ కూడా ఇస్తున్నామని తెలియజేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో డబ్బు రాజు శంకర్ రెడ్డి ప్రకాష్ రతన్ కుమార్ మోహన్ పాల్గొన్నారు

## విజయరామారావు రెండవ వర్ధంతి వేడుకలు



**వస్తవ తెలంగాణా అల్వాల్ /.**మాజీ మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరక్టర్ కే. విజయరామారావు రెండవ వర్ధంతి వేడుకలు అల్వాల్ జెఎసి సెంటర్ లో ఘనంగా జరిగాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పట్లోల్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబిఐ డైరక్టర్ గా, రాష్ట్ర మంత్రిగా విజయరామారావు సేవలు మరువలేనివి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించిన విజయరామారావు నేటి ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకులు అని అన్నారు. గతంలో విజయరామారావు వద్ద పి ఏ గా పని చేసిన విజయ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కిరణ్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని తెలిపారు. ఆలయం ఆవరణలో నాలుగు ప్రాకారాల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. గతంలో ఆలయ అభివృద్ధికి 50 లక్షల రూపాయల విరాళం సైతం అందజేసినట్లు గుర్తు చేశారు. ఆలయ ప్రధాన గోపురం నిర్మాణానికి సైతం సహకారం అందిస్తున్నామని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగునంగా మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షేక్ హుస్సేన్, ఆలయ ఈఓ శశిధర్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో స్వామివారి కల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ మహోత్సవానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి కల్యాణోత్సవంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ స్వామివారి కల్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులును సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,ఈఓ శశిధర్ గుప్తా, పర్యవేక్షకులు సోమప్ప, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న టి పి ఎస్ సంజనను తొలగించిన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్....





PROCEEDINGS OF THE ZONAL COMMISSIONER-QUTHBULLAPUR ZONE
Present ,Sri.Sandeep Kumar Jha, IAS
Zonal Commissioner

Proc.No: C1/ZC/QPZ/CMC/2026. Dt: .02.2026

**Sub:** Quthbullapur Zone-Dundigal Circle- conduct of surprise raid by Anti Corruption Bureau on **19.02.2026** at the Office of Dundigal Circle certain unauthorised transaction pertaining to Smt. Sanjana, Town Planning Supervisor - detrimental to public service integrity noticed - Suspension orders issued-Reg.

**Ref:** 1.Press Note issued by Anti Corruption Bureau officials **19.02.2026**
2.Rule 3 ofTelangana Civil Services (Conduct) Rules, 1964
3. Rule 8 of Classification,Conduct & Appeal (CCA) Rules -1991
4. Section 141 (B) of GHMC Act-1955

*******

Vide ref 1st cited it was stated that during the recent searches/raids conducted by the Anti Corruption Bureau on Dt: **19.02.2026** at the O/o Dundigal Circle, certain material evidence (WhatsApp chats) pertaining to Smt. Sanjana, Town Planning Supervisor is preliminary found i.e unauthorized monetary transactions, suspected to be in the nature of illegal gratification, were routed to the firm belonging to the husband of Smt. Sanjana, Town Planning Supervisor working in Dundigal Circle.

The said activity prima facie indicate involvement in acts amounting to bribery and misconduct, which are violative of provisions stipulated vide ref 2nd cited, and are very much serious in nature and detrimental to public service integrity and therefore as per the provisions stipulated vide ref 3rd cited contemplate disciplinary Action.

In view of the above and under the provision conferred vide ref 4th cited, Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle is herewith placed under suspension with immediate effect, pending disciplinary proceedings and outcome of investigation by the Anti Corruption Bureau authorities

During the period of suspension:

- Smt.Sanjana shall not leave the headquarters without prior permission of the undersigned.
- She shall be entitled to subsistence allowance as per rules
- She is directed to hand over charge of her duties, etc. immediately to the Smt. Saritha Sen,TPS,Nizampet Circle.

Sd/-
**Zonal Commissioner**
**Quthbullapur Zone, CMC**

**To.**
Smt. Sanjana, Town Planning Supervisor, Dundigal Circle No.59,CMC.
(Through proper channel).
**Copy Submitted to:**
1The Commissioner, Cyberabad Municipal Commissioner for kind ratification
2. The Superintendent of Police, Anti-Corruption Bureau, Hyderabad for favour of information.

**Copy to:**
1. The Deputy Commissioner, Dundigal Circle for favour of information
2. The Municipal Commissioner, Gaddapotharam Municipality for favour of

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** దుండిగల్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న సంజనపై అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఆమెను విధుల నుంచి తొలగిస్తూ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన సోదాల్లో బయటపడిన ప్రాథమిక ఆధారాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 19న దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో సంజనకు సంబంధించిన అనధికారిక ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కొన్ని ఆధారాలు లభించినట్లు సమాచారం. ముఖ్యంగా వాట్సాప్ చాట్‌లు, ఇతర డిజిటల్ ఆధారాల్లో అక్రమంగా డబ్బులు స్వీకరించినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ లావాదేవీలు సంజన భర్తకు చెందిన సంస్థ ఖాతాకు మళ్లించబడినట్లు కూడా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఈ చర్యలు ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘించేలా ఉండటమే కాకుండా ప్రజా సేవల పారదర్శకతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు, సంబంధిత సీసీఏ నిబంధనల ప్రకారం ఆమెపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజనను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, దుండిగల్ సర్కిల్‌లో ఆమె నిర్వహిస్తున్న బాధ్యతలను తక్షణమే నిజాంపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సరితా సేన్‌కు అప్పగించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం ప్రకటించాలి



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ// అసంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం ప్రకటించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన ఎమ్మెల్లే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.పేదలకు వైద్య సేవలు అందిస్తున్న యన్ యాచ్ యం లకు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు. అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్కా రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .50 లక్షల ఇన్సూరెన్స్ 5 వేల మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆశ యూనియన్ అధ్యక్షులు శ్యామల నాయకులు మంజుల, తదితరులు ఉన్నారు.

# గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ

**ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కేసిఆర్ పెద్దపీఠ**
**పటాన్చెరులో గత 27 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం హర్షనీయం..**
**తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ..**
**భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు**
**సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం**
**ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం నిలిచిపోవాలని అల్లాను ప్రార్థించండి..**
**ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు**
**భారీ సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు**










**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**గంగా జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీక తెలంగాణ రాష్ట్రమని.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేసిన మహోన్నత నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. గత 27 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మహమ్మద్ అలీతో పాటు, శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమూద్ అలీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి మరువ లేనిదని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ.. గొప్ప సెక్యులర్ వాదిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిలిచిపోతున్నారని అభినందించారు. సొంత నిధులతో ఆశిర్ఖానాలు, మసీదులు, దర్గాలు నిర్మించడం అభినందనీయమన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ముగిసిపోయేలా అల్లాను ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని కోరారు. నియోజకవర్గంలో కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొంది స్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు..అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మధు జీ జన్మదిన్ ముబారక్...

**నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే...**
**ఢిల్లీలో ఖర్గే ఆశీస్సులు తీసుకున్న నీలం మధు ముదిరాజ్..**
**బీసీ ల రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులపై చర్చించిన ఖర్గే..**
**ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలు మరింత బలంగా తీసుకెళ్లండి..**
**కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ మీకు ఎల్లవేళలా ఉంటుంది..**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** మధుజీ జన్మదిన ముబారక్ అంటూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 14న తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం నీలం మధు ముదిరాజ్ ఢిల్లీ రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే నీలం మధును ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. బీసీల సంక్షేమం, రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులు, రానున్న రోజుల్లో పార్టీ, ప్రభుత్వ అవకాశాలపై చాలా సేపు ఆయన మాట్లాడారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడికి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నీలం మధు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆశీస్సులు తీసుకొని ధన్యవాదాలు తెలిపారు.



# మౌలిక వసతుల కల్పన మా ధ్యేయం -- కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ ధ్యేయమని కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి తెలిపారు.స్థానిక వార్డులో వీధి దీపాలకు కరెంటు స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వెంటనే స్పందించిన కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి స్తంభాలు ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ఎప్పుడూ ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తుల రమేష్, బీఆర్ఎస్ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అర్జున్ గౌడ్, విద్యుత్ సిబ్బంది పండరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధార్ సేవలు

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**
**- మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం**




**,గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**ప్రజల అవసరాలకు అనుగుణంగా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైనదిగా ఉండటంతో గుమ్మడిదల మండల పరిధిలో ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ కోసం ఇతర మండలాలు, మున్సిపాలిటీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ సంబంధిత అధికారులతో చర్చించి గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయి.ఈ సందర్భంగా శుక్రవారం నిర్వాహకులు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ వంటి సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సారెడ్డిగారి పద్మ, ఆకుల మాధవి, కత్తుల రమేష్, అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, బెంబడి సంజీవరెడ్డి, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, సారెడ్డి గారి వెంకట్రాంరెడ్డి, హుస్సేన్, తుపాకుల రాజు, మద్ది శేఖర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, నరహరి ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా అధికారులకు ప్రత్యేక కార్యక్రమం

**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 13): నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రోత్సహించుకొని మహిళా అధికారులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే మహిళా సిబ్బందిలో ఉత్సాహం పెంచే ఉద్దేశంతో తగ్ ఆఫ్ వార్ క్రీడను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అదనపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య వైద్యం పరిపాలన రక్షణ, క్రీడలు, మరియు సాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు పోతున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ధైర్యం మరియు నిబ్బతతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు విశేష సేవలు అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. శాంతి భద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకమని విధుల్లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాశమ్ తో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలను సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్వో మరియు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గీతాంజలి నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ ఉపేందర్ రావు, అశోక్ రెడ్డి, ఆర్ జగన్, సబ్ ఇన్స్పెక్టర్లు గోవర్ధన్, గౌస్ పాషా, రజిత, రమాదేవి, లలిత, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అలాగే జిల్లాలో పనిచేస్తున్న మహిళ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విద్యుత్ లో వోల్టేజ్ సమస్యపై వలిగొండలో ధర్నా



**వాన్తవ తెలంగాణ :** వలిగొండ ప్రతినిధి (మార్చ్) 13 మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో లో వోల్టేజ్ సమస్యల పైన అ ప్రకటిత విద్యుత్ పై నిరసన వ్యక్తం చేసి వలిగొండ మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు అనంతరం విద్యుత్ ఏ ఇ కి వినతి పత్రం అందజేశారు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్రు యాదవ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల విద్యుత్తును అందించాలని, ఎలాంటి కోతలు లేకుండా లో వోల్టేజ్ సమస్య లు లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ఈ వేసవికాలంలో రైతు పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలన్నారు మండలంలోని అన్ని సబ్ స్టేషన్ ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సి.ఎన్.రెడ్డి, బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, రాములు, రావుల పద్మా రెడ్డి బర్ల మల్లేశం పుల్లయ్య, అంజయ్య, ఆనంద్, మండల పదాధికారులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్లూర్ శివారులో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ

**వాస్తవ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అడ్లూర్--ఎల్లారెడ్డిగ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అధికారుల ద్వారా అడ్లూర్ శివారులో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హైవే పైన ఉన్న అన్ని డాబా హోటళ్లకు పంచాయతీ కార్యదర్శులు (పి ఎస్ ఎస్) నోటీసులు జారీ చేసి, వారికి సంబంధిత లైసెన్సులు ఉన్నాయా లేదా, అలాగే నేషనల్ హైవే అధికారుల అనుమతి తీసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలని ఆదేశించారు.కలెక్టర్ గారి అప్పీల్:ప్రయాణికులు , ప్రజలు నేషనల్ హైవే పైన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్, ఫుడ్ వేస్టేజ్, పేపర్ వేస్టేజ్ వంటి చెత్తను వేయకుండా రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ గవిజ్ఞప్తి చేశారు. ఈ దిశగా గ్రామపంచాయతీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లను పంచాయతీ కార్యదర్శులు (పి ఎస్), ఎంపీఓ (ఎంపీఓ), ఎంపీడీవో (ఎంపీడీఓ)లు సంయుక్తంగా తనిఖీ చేసి, నేషనల్ హైవే అనుమతులు , గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని ఆదేశించారు. హోటళ్ల నుండి వచ్చే చెత్తను రోడ్డుపై వేస్తే సంబంధిత గ్రామపంచాయతీలు అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు.



# రామాలయంలో చోరీ.. రూ.3.50 లక్షల వెండి ఆభరణాలు అపహరణ



**వాస్తవ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలోని రామాలయంలో గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఆలయంలో ఉన్న విలువైన వెండి వస్తువులను అపహరించడంతో గ్రామంలో కలకలం రేగింది.ఎస్. ఐ. కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేయడానికి వచ్చిన ఒక మహిళ గుడి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించింది. వెంటనే ఆమె ఈ విషయాన్ని ఆలయ అర్చకులకు తెలియజేసింది. పూజారి అక్కడికి వచ్చి పరిశీలించగా ఆలయంలోని కిరీటాలు, వెండి హారతి పళ్లెం సహా మొత్తం కేజీకి పైగా వెండి ఆభరణాలు దొంగిలించబడినట్లు గుర్తించారు.దొంగిలించబడిన వెండి వస్తువుల విలువ సుమారు రూ.3.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.ఈ చోరీ ఘటనతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దుండగులను గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.

# గ్యాస్ ఏజెన్సీ యజమానులతో సమీక్షా సమావేశం

**జిల్లాలో సరిపడా సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**వాన్తవ తెలంగాణ :** జగిత్యాల ప్రతినిధి, మార్చి 13 : హైదరాబాద్ పౌరసరఫరా కమీషనర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయములో గ్యాస్ ఏజెన్సీ యజమానులు, సేల్స్ ఆఫీసర్లు, జిల్లా తహసిల్దార్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లడుతూ.. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, జిల్లాలో సరిపడా గృహ వినియోగ (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పట్టణాలలో గృహ వినియోగ (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్ల బుకింగ్ సమయము 25 రోజులు, గ్రామాలలో 45 రోజులు డెలివరి చేయబడునని తెలిపారు. సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ మాట్లడుతూ.. గ్యాస్ వ్యాపారం, గ్యాస్ గోదాముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గృహ వినియోగ (డొమెస్టిక్) వంటగ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచినా, తరలించినా ఈసీ యాక్ట్ క్రమము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యు అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్వో), పోలీస్ సిబ్బంది, పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో ఏలాంటి ఇబ్బందులు లేవు, డిమాండ్ కు అనుగుణంగా లభ్యత, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,

**గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు, తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**వాన్తవ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి మార్చి 13 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, సివిల్ సప్లై, గ్యాస్ డీలర్స్, విద్యాశాఖ, హాస్పటల్ సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (11) ఏజెన్సీల పరిధిలో 2,12131 గ్యాస్ కనెక్షన్లు కలవని, గతవారం రోజుల నుండి పైన తెలిపిన 11 గ్యాస్ ఏజెన్సీల ద్వారా 13985 సిలిండర్ల వినియోగదారులకు పంపిణీ చేయడం జరిగిందని, డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు, అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, డిమాండ్ కనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని, తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న స్టాకును గమనిస్తూ ఉండాలని వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ కి ఓటీపీ చెప్పి సహకరించాలని, వారి విధులకు ఎవరైనా ఆటంకము కలిగించినట్లయితే, అలాంటి వినియోగదరులపైన కూడా చట్టపరముగా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఎల్పిజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్ లేదా యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు.**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్** మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని సోషల్ మీడియా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఏట్టి పరిస్థితిలలో అలాంటి వార్తలను నమ్మ వద్దని తెలిపారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం 25 రోజుల అనంతరం మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని, గ్యాస్ సరఫరా చేసే వాహనాలను సిబ్బందిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎస్పీ తెలిపారు, ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రవేష్, డి.ఎన్.పి తిరుపతిరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, వెల్ఫేర్ అధికారిని సవిత, సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్ నిరంజన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా శుక్రవారం శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో -జిల్లా కలెక్టర్, ఆశిష్ సాంగ్వాన్

**వాస్తవ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13: సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎల్ పి జి లభ్యతను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు , డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిల్వ కేంద్రాలు , డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో ఎల్ పి జి స్టాక్ పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించడం తో పాటు నిల్వ ఉంచడం, మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ , అనధికార వినియోగాన్ని కట్టడి చేయాలని సూచించారు. అవసరమైతే ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ చైర్మన్‌గా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కన్వీనర్‌గా ఉండగా, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, సంక్షేమ శాఖలు, ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు.ఈ సంగర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్లు వారి డెలివరీ సిబ్బంది వినియోగదారుల నుండి అదనపు ధరలు వసూలు చేయకూడదని,వినియోగదారులకు సరిపడాఎల్ పి జి సిలిండర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సంక్షేమ సంస్థలు తమ వద్ద ఉన్న ఎల్ పి జి స్టాక్ లభ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. గృహ వినియోగ ఎల్ పి జి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం , నిల్వ ఉంచడం (హోర్డింగ్) వంటి చర్యలను కట్టడి చేయాలని, అలాంటి వారిపై ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్, 1955 లోని సెక్షన్ 6ఎ కింద కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురికావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహవినియోగదారులతో పాటు ఆసుపత్రులకు , విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన తెలిపారు.అపోహాలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడిన వారిని ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు స్కేల్ లు పెన్నుల పంపిణీ



**వాస్తవ తెలంగాణ :**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తొర్తి గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం రోజు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పాఠశాల విద్యార్థులకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దానం గంగమోహన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దానం గంగమోహన్ మాట్లాడుతూ పాఠశాల ఉపధ్యాయ బృందం చాలా బాగుంది అనీ వారి సలహా మేరకు విద్యార్థులు తొందర పడకుండా ప్రశాంతశీ గా పరీక్షలు రాయాలని.. మంచి మార్కులు సాధించి. తల్లి తండ్రులకు, ఉపాధ్యాయ బృందనికి, మన గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని అత్యధిక మార్కులు సాధించిన వారికీ మంచి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ కౌడ పెద్ద బుమేశ్వర్ పాల్గొని విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలిపారు.. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు మొదటి బహుమానం గా అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వాల గంగాధర్ (లింగారెడ్డి),గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు మహేష్, సురేష్, కచ్చకాయల గంగాధర్, నితిన్,దుర్గ, అనిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

